సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శనివారం 24, ఫిబ్రవరి 2024 పేజీలు - 8


## ఎస్సీ స్టడీ సర్కిల్‌లో

# గ్రూప్-1 కోసం శిక్షణ

నల్గొండ జిల్లా బ్యూరో

రాష్ట్రంలో 12 జిల్లా కేంద్రాలలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న స్టడీ సర్కిల్స్‌లో గ్రూప్-1 ప్రభుత్వంచే భర్తీ చేయబడే ఇతర ఉద్యోగాల పోటీపరీక్షల శిక్షణ కొరకు నోటిఫికేషన్ నేడు అనగా 23.02.2024 తేదిన రాష్ట్ర షెడ్యూల్డ్ కులముల స్టడీ సర్కిల్ రాష్ట్ర డైరెక్టర్ సి. శ్రీధర్ జారీ చేశారిని నల్గొండ జిల్లా, యాదాద్రి-భువనగిరి జిల్లాలకు చెందిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి అని నల్గొండ జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఒక్కొక్క స్టడీ సర్కిల్ నందు 100 మందికి కోచింగ్ ఇవ్వబడుతుందని, ఇందులో 75 శాత ఎస్సీలకు, 10 శాతం ఎస్టీలకు, 15 శాతం బీసీలకు ఉంటాయని తెలిపారు. మొత్తంగా 33 శాతం మహిళలకు, 5 శాతం సీట్లు వికలాంగులకు రిజర్వ్ చేయబడాడయన్నారు. భోజనం, వసతి, ఉత్తమ ఫ్యాకల్టీతో శిక్షణ, స్టడీ మెటీరియల్స్, డిజిటల్ క్లాసులు, రెఫరెన్స్‌కై వందలాది పుస్తకాలు ఉంటామని తెలిపారు. ఈ శిక్షణ 5 నెలలపాటు కొనసాగుతుందన్నారు.

# ఆండాళ్ అమ్మవారి ఊంజల్ సేవా



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రంలో యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం శుక్రవారం ఆలయంలో నిత్య పూజలతో పాటు సంప్రదాయ పర్వాలు నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభులకు ఆస్థాన పరంగా పూజించిన తదుపరి సాయం త్రం వేళ ఆండాళ్ అమ్మవారి ప్రత్యేక అలంక రణలతో తీర్చిదిద్ది ఉంజల్ సేవా ఉత్సవాన్ని చేపట్టారు. ముత్యాల పల్లకి పై అలంకృత అయిన అమ్మవారిని ఆరాధిస్తూ పూజారులు హారతి నివేదించారు. ఆస్థాన విద్వాంసులు సన్నాయి రాగాలు డోలు వాయిద్యాలు మేళతా ళాలతో సంకీర్తనలు పలికించి అమ్మవారికి నివేదన సమర్పించారు. ప్రధాన ఆలయంలో శుక్రవారం పురస్కరించుకొని ఆండాళ్ అమ్మవారి ఉంజల్ సేవ మహోత్సవం ఆలయ అర్చకులు నిర్వహించారు. శుక్రవారం వివిధ కైంకర్యాల్లో వచ్చిన ఆదాయం. 18,50,451.

# పట్టణాన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దుతా

**ఎమ్మెల్యే పద్మావతి** **రూ.50 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**





కోదాడ, మేజర్ న్యూస్ : పట్టణాన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. రూ.50 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. దుర్గాపురం, కొమరబండ వై జంక్షన్ల వద్ద స్వాగత ఆర్చ్ పనులు, ఖమ్మం కూడలి డెవలపుమెంట్ పనులు, పెద్ద చెరువు సుందరీకరణ పనులు, శ్రీరంగాపురం, బాలాజీనగర్‌లలో పీహెచ్‌సీల పనులు, శ్రీమన్నారాయణ కాలనీలో తాగునీటి పనులకు శంకుస్థాపనలు చేశారు. పలుచోట్ల నిర్మించిన సీసీ రోడ్లు, పార్కులను ఆమె ప్రారంభించారు. ఎమ్మెల్యే పద్మావతి మాట్లాడుతూ అభివృద్ధి పనులకు ఎన్ని నిధులైనా వెచ్చించి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. మోడల్ పట్టణంగా తీర్చిదిద్దుతామన్నారు. నియోజకవర్గంలో 238 మందికి రూ.2.38కోట్ల విలువైన షాదీముబారక్, కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసినట్లు వివరించారు. చైర్ పర్సన్ సామినేని ప్రమీల, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, ఆర్డీఓ సూర్యనారాయణ, డీహెచ్ఎంఓ కోటా చలం, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, రామారావు, పార సీతయ్య, కరి శివసుబ్బారావు, గందం యాదగిరి, షాబుద్దీన్, కట్టెబోయిన జ్యోతి శ్రీనివాస్, సుశీల రాజు, కోటిరెడ్డి, రమా నిరంజన్ రెడ్డి, కందుల చంద్రశేఖర్, పుల్లారెడ్డి, డాక్టర్ సుబ్బారావు, పబ్బా గీత, కమిషనర్ రమాదేవి, నాయకులు పాల్గొన్నారు.

# 5 సంవత్సరాలలోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేయించాలి

**- కలెక్టర్ దాసర హరిచందన**




నల్గొండ జిల్లా బ్యూరో

చిన్న పిల్లలు పోలియో వ్యాధి బారిన పడకుండా మార్చి 3న నిర్వహించనున్న పల్స్‌పోలియో కార్యక్రమంలో 5 సంవత్సరాల లోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేయించాలని జిల్లా కలెక్టర్ హరిచందన కోరారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యలయంలోని సమావేశ మందిరంలో పల్స్‌పోలియో కార్యక్రమ నిర్వహణపై ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి టాస్క్‌ఫోర్స్ సమావేశంలో ఆమె మాట్లాడుతే మార్చి 3న ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాలలో 5 సంవత్సరాల లోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని, 3వ తేది ఏదైనా కారణ చేత చుక్కలు వేయించుకోలేని వారికి 4,5 తేదిలలో ఇల్లు ఇల్లు తిరిగి పోలియో బృందాలు పొలియో చుక్కలు వేస్తాయని తెలిపారు. నల్గొండ జిల్లాలో సుమారు లక్ష 54 వేల 895 మంది 5 సంవత్సరాలలోపు చిన్నారులు ఉన్నారని వారందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలని ఆదేశించారు. తల్లిదండ్రులు సైతం పిల్లలు పోలియో బారిన పడి వికలాంగులు కాకుండా తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. పోలియో చుక్కలు వేసేందుకు గ్రామీణ ప్రాంతాలలో 1070 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, అలాగే 4280 పల్స్‌పోలియో బృందాలను నియమించామని, 107 సూపర్‌వైజర్‌లను నియమించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశానికి డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ వేణుగోపాల్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ జమీర్, సర్వేలేన్స్ మెడికల్ అధికారి డాక్టర్ ప్రశాంత్, జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ సభ్యులు హాజరయ్యారు.

# పార్లమెంట్ ఎన్నికల వ్యయ నిర్వహణ కమిటీ సభ్యులు శిక్షణా తరగతులు

**ఎన్నికల ఎక్స్‌పెండిచర్ అండ్ మానిటరింగ్ నోడల్ అధికారి, జిల్లా కోపరేటివ్ ఆఫీసర్ కిరణ్ కుమార్**



నల్గొండ జిల్లా బ్యూరో

శుక్రవారం కలెక్టరేట్‌లో ఉన్న ఉదయాదిత్య భవన్‌లో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ వ్యయ పరిశీలకుల బృందాలు, ఎంసీఎంసీ కమిటీ సభ్యులకు ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థుల వ్యయాన్ని ఎలా లెక్క కట్టాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహనర కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా చెక్‌పోస్టుల వద్ద ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం తనిఖీలు నిర్వహించడం బ్యాంకుల ద్వారా మొత్తాలు దొరికి న సమయంలో తీసుకోవలసిన చర్యలు తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. జిల్లా పౌర సంబంధాల అధికారి యు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) విధులు బాధ్యతలు, వ్యయ నిర్వహణ ప్రకటనలు జారీ అనుమతులు ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసారమయ్యే న్యూస్ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల శిక్షణ నోడల్ ఆఫీసర్, వ్యవసాయ శాఖ జెడి శ్రవణ్ కుమార్, ఎన్ఐసి అధికారి గణపతి రావు, ఎంసీఎంసి సభ్యులు శేషాచార్యులు, మాస్టర్ ట్రైనర్ తరాల పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

# రవాణా అధికారి ఆనంద్ శ్యాం ప్రసాద్‌ను సన్మానించిన నక్కల చిరంజీవి యాదవ్



భువనగిరి మేజర్‌న్యూస్ఃయాదాద్రిభువనగిరి జిల్లాకు నూతనంగా రవాణాధికారిగా విచ్చేసిన ఆనంద్ శ్యాం ప్రసాద్‌ను బీఆర్ఎస్ పార్టీ నాయకులు నక్కల చిరంజీవి మరియు ఎస్సీఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమీటి సభ్యులు బీఆర్ఎస్ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు కంచనపల్లి నర్సింగ్‌రావు కలసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

సూర్య



# హక్కులకై పోరాడుతున్న యువ రైతు హత్యకు బిజేపి బాధ్యత వహించాలి

### మేక అశోక్ రెడ్డి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు



రామన్నపేట, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని పండించిన పంటకు ప్రభుత్వం కనీస మద్దతు ధర ఇవ్వాలని, విద్యుత్ సవరణ చట్టం ఉపసంహరించుకోవాలని, రైతాంగ సమస్యలు పరిష్కరించాలని డిల్లి సరిహద్దులో ప్రజాస్వామ్యయుతంగా ఉద్యమిస్తున్న రైతులపై కేంద్ర బిజేపి ప్రభుత్వం పైశాచిక దాడులు సరికావని, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ డిల్లీ రైతు పోరాటంలో భాగంగా పంజాబ్ సరిహద్దులో యువ రైతు శుభకరన్ సింఘ్ పై పోలీసు తుపాకీ తూటాలతో హత్య చేయడం పాశవిక చర్య అని ఆయన అన్నారు. అన్నం పెట్టే రైతులపై నిర్బందాలు మోపడం అప్రజాస్వామిక చర్య అని, పోరాడుతున్న రైతులతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలి కానీ ఇలా హత్యలు చెయడం ఫ్యాక్షనిజం తలపిస్తుందని. ఆయన అన్నారు. రైతు హత్యపై సమగ్రవిచారణ జరిపి హర్యాన ప్రభుత్వం బాధ్యత వహించాలని, లేని పక్షంలో రైతు ఉద్యమం తీవ్ర స్ఫాయిలో కొనసాగుతుందని, మేక అశోక్ రెడ్డి అన్నారు.

# గ్రామాలలో మౌళిక వసతుల కల్పనే లక్ష్యం

### - డిసిసిబి డైరెక్టర్ కుంభం శ్రీనివాస్ రెడ్డి

### - కొరటికల్‌లో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన



మునుగోడు, మేజర్‌న్యూస్ : గ్రామాలలో మౌళిక వసతుల కల్పనే లక్ష్యం అని డిసిసిబి డైరెక్టర్, మునుగోడు పిఏసిఎస్ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కొరటికల్ గ్రామంలో మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో మంజూరు చేసిన 10 లక్షల రూపాయల సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మునుగోడు మండలానికి ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కింద వివిధ గ్రామాలకు కోటి యాభై లక్షలు రూపాయలు సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే మంజూరు చేయించరన్నారు.రాబోయే రోజుల్లో మండలానికి అధిక నిధులు కేటాయించి అభివృద్ధి వస్తాయి అన్నారు.ఈ కార్యక్రమంలో మందుల బీరప్ప, కొరటికల్ గ్రామ శాఖ అధ్యక్షులు దండు లింగస్వామి, మందుల స్వామి కొరటికల్ గ్రామ కాంగ్రెస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. అనంతరం మందుల బీరప్ప ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, అభిమానులు డిసిసిబి డైరెక్టర్ కుంభం శ్రీనివాస్ రెడ్డి సన్మానించారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీముబారఖ్ చెక్కుల పంపిణీ

### చైర్‌పర్సన్ సామినేని ప్రమీల



కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : 17వ వార్డులో కళ్యాణ లక్ష్మి, షాదీముబారఖ్ చెక్కులను చైర్ పర్సన్ సామినేని ప్రమీల చేతుల మీదుగా లబ్దిదారులకు అందజేశారు. వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్ హనుమంతరావు, అధ్యక్షుడు దాదావలి, వంగవీటి రామారావు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ సహజం

### ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి



నూతనకల్, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ సహజమని ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, జెడ్పిటిసి కందాల దామోదర్ రెడ్డిలు అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఇటీవల ఎంపీడీవోగా ఇక్కడ నుండి బదిలీ అయినా ఇందిరాను ఘనంగా సన్మానించారు. గత ఐదు సంవత్సరాలు ఎంపీడీవో మండల ప్రజలకు చేసిన సేవలను గుర్తు చేశారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బంది మాజీ సర్పంచులు ఎంపీటీసీలు వేరువేరు శాల్వాలతో ఘనంగా సన్మానం చేసి వీడ్కోలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత ఎంపీడీవో సునీత, ఎపిఓ శ్రీరాములు, పిఆర్ఏఈ లావణ్య, సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు చూడి లింగారెడ్డి, మాజీ సర్పంచులు కొంపల్లి రాంరెడ్డి, మరాటి రామస్వామి, మరాఠి రామస్వామి, బొల్లెపల్లి అశోక్, ఎంపీటీసీలు పన్నాల రమా మల్లారెడ్డి, గుర్రం సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ పాలనలోనే దేశ అభివృద్ధి

### తెలంగాణలో బిజెపి అధికారంలోకి తీసుకురావడం కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి



చండూర్ మేజర్ న్యూస్ః ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనలోనే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని బీజేపీ జాతీయ నాయకులు మురళీధర్ రావు అన్నారు. విజయ సంకల్ప యాత్రలో భాగంగా శుక్రవారం చండూర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీని 12 లోక్‌సభ స్థానాల్లో గెలిపిస్తే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి మోదీనే గ్యారెంటీ అని హామి ఇచ్చారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయపన చేస్తుందని హామీలు అమలుచేయకపోతే నిప్పులపై నిలబెడతామన్నారు. గత కొంత కాలంగా కాంగ్రెస్ పాలనలో నియోజకవర్గం పూర్తిగా వెనుకబడిపోయిందని అన్నారు. జిల్లాలో కోమటిరెడ్డి బ్రదర్స్ అభివృద్ధిని గాలికి వదిలేసి రాజకీయ గుత్తాధిపత్యంకోసం ఆరాటపడుతున్నారని ఎద్దేవ చేశారు. నియోజకవర్గంలో డిగ్రీ కాలేజీ భవనం లేదు. వంద పడకల ఆసుపత్రి, ఎస్ఎల్బీసి, డిండి, రిజర్వాయర్ జాడే లేదు. కుల వృత్తులు కనుమరుగవుతున్నా కోమటిరెడ్డి బ్రదర్స్ ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. చేనేత కార్మికులు ఎక్కువగా ఉన్నచేత చేనేత క్లస్టర్లు ఏర్పాటు చేయడంలో స్థానిక ఎమ్మెల్యే విఫలమయ్యారన్నారు. బీజేపీని ఖతం చేస్తామంటూ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పిచ్చిగా మాట్లాడుతున్నారని అలాంటి వారు ఇప్పటికే కనుమరుగయ్యారని హెచ్చరించారు. రాజ్యాంగ బద్దమైన పదవిలో ఉన్నవారు చట్టాలకు లోబడి పనిచేయాలన్నారు.

# సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

### ఎస్సై ఏడుకొండలు



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని స్థానిక ఎస్సై ఏడుకొండలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గిరిజన గురుకుల పాఠశాలలో విద్యార్థులకు జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే సూచన మేరకు, అడిషనల్ ఎస్పీ మేక నాగేశ్వరరావు, షీ టీమ్స్ ఇన్చార్జి సూర్యాపేట డిఎస్పి జి.రవి సీఐ శ్రీనివాస్ ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని గిరిజన గురుకుల పాఠశాలలో నిర్వహించిన షీ టీమ్స్, సైబర్ నేరాలు పైన పోలీసు కళాబృందంచే ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమలో పాల్గొని మాట్లాడుతూ మహిళల భద్రత రక్షణ100 డైల్ గురించి, సోషల్ మీడియా ఓటిపి ఫ్రాడ్స్, సైబర్ నేరాల గురించి టోల్ ఫ్రీ నెంబర్ 1930 గురించిసెల్ ఫోన్ వలన కలిగే అనర్ధాల గురించి, విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆటపాటలతో విద్యార్థినిలకు చక్కటి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శోభారాణి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది విజయ్, పోలీస్ కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య గోపయ్యచారి నాగార్జున విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

### ఎంపీపీ మల్లెల రాణి, జడ్పీటీసీ కృష్ణకుమారి



కోదాడ రూరల్, మేజర్‌న్యూస్ : అడ్లూరు (కె) గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎంపీపీ మల్లెల రాణి, జడ్పీటీసీ కృష్ణకుమారి శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేవూరి వెంకటాచారి, సర్పంచ్ తిరపయ్య, సత్యనారాయణరెడ్డి, రామాంజనేయులు, నర్సిరెడ్డి, వెంకటేష్, శివారెడ్డి, వెంకటేష్, మోహన్ రెడ్డి, ప్రకాశరావు, వెంకటరత్నం పాల్గొన్నారు.

# స్వర్గీయ ఎమ్మెల్యే లాస్య నందితాకు ఘన నివాళి

### – బీఆర్ఎస్ నాయకులు



భువనగిరి మేజర్‌న్యూస్ఃశుక్రవారం ఉదయం రోడ్డు ప్రమాదంలో ఆకస్మీకంగా మృతి చెందిన సికింద్రబాద్ కంటోన్మెంట్ శాసన సభ్యురాలు లాస్య నందితకు భువనగిరి పట్టణ, మండల నాయకులు ఘనంగా నివాళ్లులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాటలాడుతు ఒక యువ ఎమ్మెల్యేను పోగొట్టుకున్నామని, ఆమెలేని లోటు తీరనిదని అన్నారు. ఈ కార్యక్రమములో భువనగిరి పట్టణ అధ్యక్షులు అబోతుల కిరణ్ కుమార్‌రెడ్డి,ప్రదాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి,రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొలుపుల అమరేందర్,భువనగిరి మార్కెట్ కమీటి మాజీ వైస్ చైర్మన్ అబ్బగాని వెంకట్‌గౌడ్,అతికం లక్ష్మినారాయణ,గోమారి సుధాకర్, నక్కల చిరంజీవి, రాచమల్ల రమేష్, రాజశేఖర్, సుభాష్, సూరజ్, శివ, అజయ్, రహీమ్, పాండు తదితరులు పాల్గోన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ప్రదాన కార్యదర్శి ఉప్పల సిద్ది లింగం జన్మదిన వేడుకలు



భువనగిరి(రాజపేట) మేజర్‌న్యూస్ : ఆర్యవైశ్య సంఘం ప్రదాన కార్యదర్శి ఉప్పల సిద్ది లింగం జన్మదిన వేడుకలను రఘునాధపురంలోని అయన స్వగ్రామములో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మరియు సీనియర్ జర్నలిస్టు ఉప్పల రమేష్ శాలువాతో, పూలమాలతో, మిఠాయిలతో కేక్ కట్ చేయించి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఉప్పల రమేష్ మాటలాడుతు సంఘంనకు దాత,నిరంతరం సంఘం అబివృద్దికి తన వంతు కృషిని అందజేస్తున్న ఉప్పల సిద్ది లింగం మరింత సంఘం కోసం శ్రమించాలని,నిండు నూరేళ్ళు జీవించాలని భగవంతుని ప్రార్దించినట్టు తెల్పారు. ఆనంతరం పలువురు ప్రజా నాయకులు,సంఘ పెద్దలు పాల్గోని జన్మదిన శూభాకాంక్షలు తెల్పారు.

# మైనార్టీ గురుకులంలో విద్యార్దులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణంలోని మైనార్టీ గురుకులంలోని 10వ తరగతి మరియు ఇంటర్‌మిడియెట్ చదువుతున్న విద్యార్దులకు శుక్రవారం భువనగిరి పట్టణ కాంగ్రేస్ ఉపాధ్యక్షులు ఎండి బాబా సహకారంతో పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేసారని పేరెంట్స్ కమీటి చైర్మన్ శేక్ హమీద్ పాశ తెల్పారు. ఈ సందర్బంగా ప్రిన్సిపాల్ శ్రీకాంత్,హమీద్ పాశ మాటలాడుతు విద్యార్దులు చదువులో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. విద్యార్దులు తమకు ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని ఆ లక్ష్య సాధన ద్యేయంగా ముందుకు సాగాలని అన్నారు. ఈ సందర్బంగా విద్యార్దులకు సహయంగా అందించిన దాతలకు కృతజ్ఞతలు తెల్పారు. ఈ కార్యక్రమములో వార్డెన్ ఎండి శానుర్,ఉపాధ్యాయులు రమేష్,నవీన్,బిక్షపతి, మురళీమోహన్, తులసి, ప్రసాద్ తదితరులు పాల్గోన్నారు.

# అభయాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి కృషి

### ఎమ్మెల్యే పద్మావతి

### ఘనంగా 21వ వార్షికోత్సవం







కోదాడ, మేజర్ న్యూస్ : శ్రీరంగాపురం అభయాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. 21వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులంతా కలిసి ఎమ్మెల్యే పద్మావతిని ఘనంగా సత్కరించారు. పెద్దఎత్తున అన్నదానం నిర్వహించారు. మునిసిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్ కందుల చంద్రశేఖర్, ఆలయ కమిటీ అధ్యక్షుడు వనపర్తి రామయ్య, బెక్కం వెంకటేశ్వర్లు, మల్లు దుర్గారెడ్డి, కుర్రి నర్సయ్య, పల్లా వెంకటేశ్వర్లు, చిత్తలూరి రామయ్య, మల్లు భిక్ష్మారెడ్డి, దాచేపల్లి నరేష్, వనపర్తి వీరయ్య, పల్లా నర్సయ్య, బొలిశెట్టి నారాయణ, పరిపూర్ణాచారి, గోవర్ధన్, రమేష్, సైదా పాల్గొన్నారు.

### అంగన్‌వాఢీ సెంటర్‌ల్లో

# కుర్చీలను అందజేసిన "రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి"

భువనగిరిటౌన్ మేజర్‌న్యూస్ఃమాధవ సేవయే మానవ సేవగా ముందుకు సాగుతున్న "రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి". శుక్రవారం భువనగిరి పట్టణంలోని హౌజింగ్ బోర్డులోని అంగన్‌వాఢీ సెంటర్‌లో-10కుర్చీలు. తాతనగర్‌లోని అంగన్‌వాఢీలో-20 కుర్చీలను క్లబ్ అధ్యక్షులు పడమటి జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదగా అందించడం జరిగినది. ఈ సందర్బంగా అధ్యక్షులు పడమటి జగన్‌మోహన్‌రెడ్డి మాటలాడుతు రాబోయో రోజులలో మరిన్ని సేవ కార్యక్రమములను అంగన్ వాఢీ సెంటర్లలో పిల్లలకు అందిస్తామని తెల్పారు. ఈ కార్యక్రమములో అసిస్టెంట్ గవర్నర్ చిన్న లక్ష్మణ్,కోశాధికారి వేమూరి అశోక్ కుమార్, మాజీ అధ్యక్షులు పెద్దలు మంచికంటి వెంకటేశం, దేవేంద్రచారి, కిషన్‌జీ, హరి, రవీందర్, వేణుమాధవ్, మల్లారెడ్డి,మధు,అంగన్‌వాఢీ టీచర్లు నవత, బాలమణి, అరుణ తదితరులు పాల్గోన్నారు.

# రామాలయం పునఃనిర్మాణానికి భారీ విరాళాలు



కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : కోదండరామాలయ పునఃనిర్మాణ మహోత్సవం మార్చి 20న జరగనున్న విషయం తెలిసిందే. పలువురు దాతలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి తమ వంతుగా విరాళాలు అందజేస్తున్నారు. చెరుకూరి ప్రభాకర్‌రావు రూ. 5లక్షలు, దంతాల నాగయ్య రూ. 2 లక్షలు, కల్లూరి సత్యనారాయణ రూ. 2 లక్షలు, సుతారి వెంకయ్య కుమార్తె రూ. 2 లక్షలు, వేదాంతరావు, ప్రేమ్ కరణ్ రెడ్డి, నవీన్ రెడ్డి, వీరయ్య, డాక్టర్ సుబ్బారావు, రామారావు, ఎర్నేని బాబు, పోటు వెంకటేశ్వరరావు, మోత్కూరి నాగాచారి, రంగిశెట్టి వెంకటప్పయ్య, అమృతారెడ్డిలు విరాళాలు అందజేశారు.

# కళ్యాణలక్ష్మి, షాదీముబారఖ్ చెక్కుల పంపిణీ

### ఎంపీపీ మల్లెల రాణి, జడ్పీటీసీ కృష్ణకుమారి



కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : ఎమ్మెల్యే పద్మావతి ఆదేశాల మేరకు మండలంలోని పలువురు కళ్యాణలక్ష్మి, షాదీముబారఖ్ లబ్దిదారులకు ఎంపీపీ మల్లెల రాణి, జడ్పీటీసీ కృష్ణకుమారి చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేశారు. వరప్రసాద్ రెడ్డి, రేవూరి వెంకటాచారి, శరభయ్య, రంగారావు, రమేష్, రామకృష్ణ, శేషు, నాయకులు పాల్గొన్నారు.

# మహిళల బైండోవర్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : శుక్రవారం దాతర్పల్లి గ్రామంలో అనుమానాస్పదంగా ఐదుగురు మహిళలు తిరుగుతున్నారని యాదగిరిగుట్ట పోలీసులకు సమాచారం రాగా వారిని పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి విచారించినాము. వారి వివరాలను పరిశీలించగా వారందరూ గజ్వేల్ టౌన్‌కి సంబంధించిన వారని తక్కువ మొత్తంలో డబ్బులు అధిక వడ్డీలకు ఇచ్చి తిరిగి వసూలు చేసుకునే వాళ్ళని తెలిసింది. కండెల జ్యోతి, జగన్నాథం నాగమ్మ, పోలే యశోద, జగన్నాథం జ్యోతి, జగన్నాథం నాగమ్మలుగా తెలిసింది. వీరిని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ వెంకటేశ్వర్లు ఎదుట బైండోవర్ చేసినట్లు సిఐ రమేష్ తెలిపారు. 109 సిఆర్‌పిసి కింద బైండోవర్ చేయడం జరిగింది. ఇలాగే ఎవరైనా అనుమానాస్పదంగా తిరిగితే అట్టి సమాచారాన్ని పోలీసువారికి తెలియజేసి సహకరించగలరని సీఐ రమేష్ తెలిపారు.

సూర్య



# అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

## ఎస్సై చందా వెంకటేశ్వర్లు

## బెల్ట్ షాపులు నిర్వాహకులకు ప్రత్యేక కౌన్సిలింగ్



మునుగోడు, మేజర్‌న్యూస్ : అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ చందా వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండలంలోని కొరటికల్, కొంపెల్లి, చల్మెడ, చోల్లేడు, పలివెల గ్రామాలకు చెందిన బెల్ట్ షాపు నిర్వాహకులకు స్థానిక పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎవరైనా అక్రమంగా మధ్యాన్ని విక్రయిస్తే సమాచారం ఇవ్వాలని సూచించారు.

# ఎస్ఐని సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల ఎస్సైని బిఆర్ఎస్ పార్టీ నాయకులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలు గౌడ్, నాయకులు భూ రెడ్డి సంజీవరెడ్డి, చూడి లింగారెడ్డి,బద్దం ప్రశాంత్ రెడ్డి, బత్తుల విద్యాసాగర్,బత్తుల విజయ్, కొచ్చర్ల బాబు ఉన్నారు.

# మాజీ మంత్రి మహమ్మద్ షబ్బీర్ అలీని కలిసిన ఎండి జమీరుద్దీన్

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మాజీ మంత్రి మహుమ్మద్ షబీర్ ని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సలహా దారులుగా నియమించినందున నేపథ్యంలో శుక్రవారం ఆయన కార్యాలయంలో మహమ్మద్ షబ్బీర్ అలీని, రాష్ట్ర మైనారిటీ సెల్ వైస్ చైర్మన్, రామన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్ కలిసి పూల బొక్కేను అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ మైనార్టీల పట్ల అభివృద్ధి చెందుతుందని, ఎండి జమీరుద్దీన్ ఆశాభావం వ్యక్తం చేశారు.  మండల కాంగ్రెస్ నాయకులు ఎండి రిజ్వాన్,ఎండి అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులపై బిజెపి ప్రభుత్వ ధమనకాండ నశించాలి

## రాతపూర్వక హామీలను అమలు చేయాలి — సిఐటియు రైతు సంఘాల నిరసన

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రైతుల పై కొనసాగిస్తున్న దమనకాండను ఆపు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.సలీం, రైతు సంఘం జిల్లా నాయకులు కుంభం కృష్ణారెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సుభాష్ విగ్రహం వద్ద రైతు కార్మిక సంఘాలతో కలిసి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై బ్లాక్ డే నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో రైతులు సంవత్సరకాలం చేసిన ఆందోళనతో కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేస్తామనీ మద్దతు ధర చట్టం చేస్తామని రైతులపై పెట్టిన కేసులను ఎత్తి వేస్తామని రాతపూర్వక హామీని ఇచ్చి అమలు చేయకుండా ఉండడంతో ప్రస్తుతము హర్యానా పంజాబ్ చండీగఢ్ రాష్ట్రాలలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులపై కేంద్ర ప్రభుత్వం తమ బలగాలతో భాష్పవాయువులు వాటర్ కెనాన్లు రబ్బరు బులెట్లు ముళ్లకంచలు వేసి అనేక నిర్బంధాలకు గురిచేయడం సరికాదని ఈ బుల్లెట్ల వర్షంలో శుభకరన్ సింగ్ అనే యువరైతు చనిపోయారని ఈ చావుకు కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహిస్తూ కుటుంబాన్ని ఆదుకునీ గాయపడిన వారికి నష్టపరిహారం ఇవ్వాలని ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తమ పండించిన పంటకు మద్దతు ధర కల్పించాలని కోరుతున్న రైతులపై ఇలాంటి హేయమైన చర్యలకు పాల్పడడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి



ప్రభుత్వం కార్మికులు అనేక సంవత్సరాలు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా చేసి కార్మికులను యాజమాన్యాలకు కట్టు బానిసలను చేస్తున్నదని వెంటనే నాలుగు లేబర్ కొడ్లను రద్దు చేయాలని కార్మికులకు కనీస వేతనం 26,000 నిర్ణయించి అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ పోలే సత్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు భిక్షం, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొల్లు రవీందర్ కుమార్, సిఐటియు జిల్లా నాయకులు సలువోజు సైదాచారి, గడ్డం రాములు, కళ్లెం బుచ్చిరెడ్డి, మల్లేపల్లి రాంబాబు, వడ్డే రవి, చెరుపల్లి శివమ్మ, పాలకూరి అండాలు,పోలే వెంకన్న, ఎల్లయ్య, రమేష్, ఈర్ల మారయ్య సల్లోజు విష్ణుమూర్తి, వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి


## - మేనేజర్ దీప్తి - ఆర్థిక అక్షరాస్యత, నగదు రైతులపై సింగారంలో అవగాహన సదస్సు



మునుగోడు, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అని మేనేజర్ దీప్తి కోరారు. శుక్రవారం మండలంలోని సింగారం గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత, నగదు రహిత లావాదేవీలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ దీప్తి మాట్లాడుతూ డిసిసిబి బ్యాంక్ లో రైతులకు మార్టిగేజ్ లోన్‌లు, బంగారం పై అతి తక్కువ వాడిపై రుణ సదుపాయం ఉంది అన్నారు. డిసిసిబి బ్యాంకులో యాప్ సదుపాయం ఉండి నగదు రహిత లావాదేవీలు కూడా అందుబాటులోకి వచ్చాయి అన్నారు. ప్రజలు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎస్-ఎస్ డైరెక్టర్ ఉప్పునూతల రమేష్, డిసిసిబి బ్యాంక్ మునుగోడు బ్రాంచ్ ఫీల్డ్ ఆఫీసర్ నరేష్, సొసైటీ కార్యదర్శి పాలకూరి సుఖేందర్, సిబ్బంది, దుబ్బ పురుషోత్తం, నన్నూరి అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మాజీ సిఎల్పీ నేత

హాలియా, మేజర్‌న్యూస్ : అనుముల మండలంలో హాలియా మున్సిపాలిటీకి చెందిన కాంగ్రెస్ పార్టీ అనుముల మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి మాతృమూర్తి కుందూరు రాములమ్మ ఆకాల మరణం చెందగా వారి పార్థివ దేహానికి పూలమాలవేసి, నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన లిమాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి వీరితో పాటు మాజీ ఎడమ కాలువ వైస్ చైర్మన్ మలిగి రెడ్డి లింగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ కాకునూరి నారాయణ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ మాలే అరుణ సత్యనారాయణ రెడ్డి, టౌన్ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్,ఎడవల్లి నరేందర్ రెడ్డి, చిట్టిపోల యాదగిరి, నిడమనూరు జడ్పిటిసి రామేశ్వరి,మాజీ సర్పంచ్ జూపల్లి శీను, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గౌని రాజా రమేష్ యాదవ్, మైనార్టీ సెల్ నియోజవర్గ అధ్యక్షుడు మజహార్ మోయినీద్దీన్, పోదిల కృష్ణ, ఓబిసి మండల అధ్యక్షుడు పిల్లి ఆంజనేయులు, యూత్ కాంగ్రెస్ అనుముల మండల అధ్యక్షుడు నకిరేకంటి సైదులు మాదిగ, కూన్ రెడ్డి కృష్ణారెడ్డి, రిక్కల వెంకట్ రెడ్డి,కుందూరు రాజేందర్ రెడ్డి, కోట నాగిరెడ్డి,కుందూరు వెంకట్ రెడ్డి, మదన్ రెడ్డి, పెంకీసు పాపిరెడ్డి, చిందే లక్ష్మణ్, చింతల వెంకటేశ్వర్లు, శ్యాంసుందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీహరి, నామిని సుధాకర్, నల్లపోతు వెంకటయ్య, గౌస్, జానారెడ్డి, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



# స్వామివారు గరుడవాహన సేవపై భక్తులకు దర్శనం



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదాద్రి పాతగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఈనెల 19వ తేదీన స్వస్తివాచనంతో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు 25వ తేదీన అష్టోత్తర శత ఘటాభిషేకంతో ముగియనున్నాయి. శుక్రవారం ఐదవ రోజు బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారికి హావనం వివిధ ప్రత్యేక పూజలు అర్చకులు నిర్వహించారు. అనంతరం స్వామివారిని గరుడ వాహన సేవ పై స్వామి అమ్మవార్లను కనులవిందుగా అలంకరించి వేదమంత్రాలు మంగళ వాయిద్యల నడుమ స్వామివారి సేవను ఆలయ పురవీధుల్లో ఊరేగించి ఆలయ మండపంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాతగుట్ట ఆలయంలో బ్రహ్మోత్సవ కార్యక్రమంలు,హావనం,గరుడ వాహన అలంకార సేవ. సాయంత్రం రథాంగ హెూమమురాత్రి 8గం. స్వామివారి దివ్య విమాన రథోత్సవము. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో, అనువంశిక ధర్మకర్త, ఆలయ అధికారులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

### శ్రీ సాయి రాఘవేంద్ర ఒకేషనల్ జూనియర్ కళాశాలలో

## ఘనంగా ఫేర్వెల్ పార్టీ

భువనగిరి టౌన్, మేజర్‌న్యూస్ ః భువనగిరి పట్టణంలోని వైయస్ఆర్ గార్డెన్‌లో భువనగిరి పట్టణానికి చెందిన శ్రీ సాయి రాఘవేంద్ర ఒకేషనల్ జూనియర్ కళాశాల ఫేర్వెల్ పార్టీని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా గీతాంజలి విద్యా సంస్దల అధినేత సింగనబోయిన మల్లేశం పాల్గోని మాటలాడుతు విద్యార్దులు ఒకేషనల్ కోర్సులను చదివి జీవితంగా స్దిరపడాలని కోరారు. ఆనంతరం విద్యార్దులు ఆటపాటలతో సంబరాలు ఆంబరాని అంటాయి. ఈ కార్యక్రమము కళాశాల ప్రిన్సిపాల్ నిలుగొండ వెంకటక్ రాజ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సంబరాలలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గోద సంపత్ కుమార్,అధ్యాపకులు వెంకటేశం,ప్రకాశ్‌రావు,మల్లేశం,చంద్రకాంత్,సంతోష్,గీత మరియు విద్యార్దిని విద్యార్దులు పాల్గోన్నారు.




### మునుగోడు నియోజకవర్గం అభివృద్ధికి

# ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

### డిసిసిబి డైరెక్టర్ కుంభం శ్రీనివాస్ రెడ్డి

### మండలంలోని చీకటిమామిడి గ్రామం రామాలయంలో హెూమం



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి రాబోయే మంత్రివర్గ విస్తరణలో మంత్రి పదవి ఇవ్వాలనీ శుక్రవారం మండలంలోని చీకటిమామిడి గ్రామంలోని రామాలయంలో డిసిసిబి డైరెక్టర్ మరియు పిఎసిఎస్ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి గ్రామస్థులతో కలిసి హెూమం నిర్వహించినారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాముల వారి ఆశీస్సులతో కచ్చితంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి వస్తుందని ఆకాంక్షించారు. తెలంగాణ కోసం ఢిల్లీలో కొట్లాడినారని అన్నారు. మునుగోడు నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా, ఆదర్శవంత నియోజవర్గంగా తీర్చిదిద్దడానికి కంకణబద్దులై ఎమ్మెల్యే ఉన్నారన్నారు. ఇప్పటికే మునుగోడు నియోజకవర్గంలో బెల్టు షాపు లేని నియోజకవర్గంగా నిలిచింది అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తాటికొండ సైదులు, పాలకూరి యాదయ్య, అనంత లింగ స్వామీ, మేకల మల్లయ్య, జీడిమడ్ల ధర్మయ్య అనంత శ్రీను పాల్గొన్నారు.

# గడ్డిపల్లి హైస్కూల్‌లో అల్పహారం పంపిణీ




నేరేడుచర్ల మేజర్ న్యూస్ః లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో గరిడేపల్లి మండలం గడ్డిపల్లి హైస్కూల్‌లో శుక్రవారం అల్పహారం కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయురాలు పి.నలిని అధ్యక్షతన క్లబ్ అధ్యక్షుడ చల్లా ప్రభాకర్ రెడ్డి, మాజీ రీజియన్ చైర్మన్ సుందరి నాగయ్య ప్రారంభించారు. అల్పహార దాత గడ్డిపల్లి పాఠశాలలో పిచేస్తున్న బయోసైన్స్ స్కూల్ అసిస్టెంట్ యం. పవిత్ర మన్మదరెడ్డి దంపతులు 3000 రూపాయల ఆర్థిహ సహాయంతో చేపట్టారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్ రెడ్డి, సుందరి నాగయ్య మాట్లాడుతూ గరిడేపల్లి మండలంలోని అన్ని ప్రభుత్త పాఠశాలలకు 10వ తరగతి విద్యార్థులకు దాతల సహకారంతో ఈ అల్పహారం కార్యక్రమాన్ని పేద విఠ్యార్ధులకు అందించడం వలన ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతిలో మంచి ఫలితాలు రావాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో అల్పహార దాత ఎం. పవిత్ర మన్మధరెడ్డి దంపతులను లయన్స్‌క్లబ్ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి జిలకల రామస్వామి, క్లబ్ సుభ్యులు విశ్వనాధ్, పాఠశాల ఉపాధ్యాయ బృందం పి. వీరబాబు, ఎ. కృష్ణయ్య, కె. చిన్నప్ప, జి.రామ్‌రెడ్డి, జి. సీతారం నాయక్, ఆర్. పరంజ్యోతి, కే. కృష్ణవేణి, ఆర్ ధర్మేష్, ఎస్ యాదయ్య, ఎస్ మన్మధరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పై కాల్పులకు నిరసనగా మోడీ దిష్టిబొమ్మ దగ్ధం



నేరుడుచర్ల మేజర్ న్యూస్ః పండించిన పంటలకు మద్దతు ధర కావాలని ఢిల్లీ ముట్టడికి వస్తున్న రైతులపై కాల్పులు జరుపగా ముగ్గురు యువ రైతులు మృతి చెందగా. ఆరుగురి పరిస్థితి విషమంగా ఉందని, ఈ కాల్పులకు నిరసరగా శుక్రవారం సిపిఐఎంల్ మాస్ లైన్ (ప్రజాపంథా) ఆధ్వర్యంలో నేరేడుచర్లలో మోడి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. మోడీ ఆదేశాల మేరకు హర్యానా ప్రభుత్వం కాల్పులు జరిపిందని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ విమర్శించింది. హుజూర్‌నగర్ నియోజకవగ కార్యద ర్శి వాసవల్లయ్య మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల క్రితం నల్ల చట్ట రద్దు చేస్తామని హామీ ఇచ్చిన మోడీ ఈ రోజు వరకు అమలు చేయకుండా కాలయాపన చేస్తూ నిర్లక్ష్యం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సత్యమ్మ, ప్రధాన కార్యదర్శి సయ్యద్ హుస్సేన్, కోశాధికారి వాస కరుణాకర్ నాయకులు ఎర్రమల శ్రీను, కారింగుల సత్యం, రంగయ్య, లక్ష్మయ్య, మాలాంబి. పావని, లక్ష్మి దేవయ్య లక్ష్మయ్య, దుర్గమ్మ షాజిదా జానకమ్మ, అలివేలు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## సోమప్ప దేవాలయంలో

# రూ. 98 వేలకు దక్కిన కొబ్బరికాలయ వేలం

నేరుడుచర్ల మేజర్ న్యూస్ః మండలంలోని సోమారం గ్రామంలో గల బృగుమాలిక సోమేశ్వర దేవస్థానం నందు మహాశివరాత్రికి కొబ్బరికాయలు అమ్ముకోవడానికి శుక్రవారం బహిరంగ వేల నిర్వహించగా 45 మంది హాజరు కాగా నలుగురు డిపాజిట్ కట్టి వేలంపాటలో పాల్గొన్నారు. కొబ్బరాకాయలు అమ్ముకొనుటకు పళ్ల నాగేశ్వరరావు 98 వేల రూపాయలకు పాటపాడి వేలం దక్కించుకున్నాడు. గత సంవత్సరము కంటే 13000 రూపాయలు పెరిగాయి. వేలంపాట పర్యవేక్షణ అధికారి సత్యనారాయణ, లోడంగి లక్ష్మయ్య, పెండెం సైదులు సోములు, నాగుల శ్రీనివాస్ శర్మ, వెంకట్రావు, చంద్రయ్య, ఆలయ అధికారి కొంకపాక మృత్యుంజయ శాస్త్రి, తదితరులు పాల్గొన్నారు.

# ఓక్రిడ్జ్ విద్యార్థులకు వివిధ విశ్వవిద్యాలయాల ఆఫర్లు




హైదరాబాద్, మేజర్‌న్యూస్ ః అకడమిక్ ఎక్సలెన్స్, విద్య పట్ల నిబద్ధతకు ప్రసిద్ధి చెందిన ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ (బాచుపల్లి) విద్యార్థులు ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయాల నుంచి ప్రారంభ ఆఫర్లు అందుకున్నారు. ఈ విజయం విద్యార్థుల అంకితభావం, విద్యా నైపుణ్యాలకు నిదర్శనంగా నిలుస్తుంది. ఉన్నత విద్యను అభ్యసించేందుకు అగ్రగామిగా నిలిపింది.

2023లో సీబీఎస్ఈ, ఐబీడీపీ విద్యార్థులు చాలా మంది ఇప్పటికే ఆయా సంస్థల నుంచి ఆఫర్లు వచ్చాయి. ఓక్రిడ్జ్ విద్యార్థులకు ఆఫర్లను అందించిన ప్రతిష్టాత్మక సంస్థలలో యూనివర్శిటీ ఆఫ్ మసాచుసెట్స్, అమ్హెర్స్ట్, యూనివర్సిటీ ఆఫ్ మిన్నెసోటా – ట్విన్ సిటీస్, వర్జీనియా కామన్వెల్త్ యూనివర్శిటీ, డ్రెక్సెల్ యూనివర్సిటీ, టెంపుల్ యూనివర్శిటీ, ఓపీ జిందాల్ యూనివర్శిటీ తదితర ఉన్నాయి. ఈ సందర్భంగా ఓక్రిడ్జ్ బాచుపల్లి సీబీఎస్ఈ కరికులమ్ హెడ్ షాలిని మాట్లాడుతూ ఈ విజయం గర్వించదగ్గ విషయం అన్నారు. విద్యార్థులు అందుకున్న ప్రారంభ విశ్వవిద్యాలయ ఆఫర్లు వారి అసాధారణ అకడమిక్ చతురత, అభ్యాసన పట్ల ఉన్న అంకితభావాన్ని ప్రతిబింబిస్తుందన్నారు.

ఈ సందర్భంగా ఓక్రిడ్జ్ బాచుపల్లిలోని అంతర్జాతీయ పాఠ్యప్రణాళిక హెడ్ అనురాధ మాట్లాడుతూ గ్లోబల్ అకడమిక్ ల్యాండ్‌స్కేప్‌లో ఈ విజయానికి ఎంతో ప్రాముఖ్యత కలదన్నారు. ఈ ఆఫర్లు విద్యార్థుల మేధస్సు, విమర్శనాత్మక ఆలోచనలను పెంపొందించడంలో ఓక్రిడ్జ్ నిబద్ధతకు తార్కాణమన్నారు. నేర్చుకోవడం పట్ల ఉన్న మక్కువను తెలియజేస్తుందన్నారు. ఈ విజయం విద్యార్థులను విద్యాపరంగానూ వ్యక్తిగతంగానూ సిద్ధం చేయడంతో పాటు ప్రపంచ స్థాయి విద్యను అందించడంలో పాఠశాల అచంచలమైన అంకితభావాన్ని ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఓక్రిడ్జ్ బాచుపల్లి ప్రిన్సిపాల్ బల్జీత్ ఒబెరాయ్ మాట్లాడుతూ విద్యార్థులు సాధించిన ఈ విజయాలపై అభినందించారు. విద్యార్థులు అందుకున్న ఈ ప్రారంభ విశ్వవిద్యాలయ ఆఫర్లు అసాధారణ ప్రతిభ, సంకల్పం, పట్టుదలను ప్రతిబింబిస్తున్నాయని తెలిపారు. ఎంతో గర్వంగా ఉందన్నారు.

డాక్టర్ కావాలనుకున్న డీపీ2 విద్యార్థి ఇషా మట్టా ప్రపంచంలోని 12 పైగా విశ్వవిద్యాలయాల నుంచి ఆఫర్లను అందుకుంది. ఈ సందర్భంగా ఇషా మాట్లాడుతూ ఓక్రిడ్జ్ ఒక మార్గదర్శకురాలిగా వ్యవహరించిందన్నారు. టీఈడీఎక్స్ వంటి ప్లాట్‌ఫారమ్‌లు, నాయకత్వ పాత్రలతో నాకు సాధికారత ఇచ్చిందన్నారు. ఇక్కడ ఎంతో నేర్చుకున్నానని తెలిపారు.

ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ బాచుపల్లి గురించి

ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్, బాచుపల్లి నార్డ్ ఆంగ్లియా ఎడ్యుకేషన్‌లో సభ్యుడు. ఇది 33 దేశాలలో 85 పాఠశాలలను కలిగి ఉంది. గ్లోబల్ నెట్‌వర్క్‌లో భాగంగా ఓక్రిడ్జ్ విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా విస్తరించి ఉన్న సంఘం నుంచి ప్రయోజనం పొందుతారు. విస్తృతమైన వనరులతో పాఠశాలలు అత్యుత్తమ బోధన, అభ్యాస అనుభవాన్ని సుసంపన్నం చేసే అసమానమైన ప్రపంచ అవకాశాలకు అందిస్తారు.

ఓక్రిడ్జ్ బాచుపల్లి హైదరాబాద్‌లోని 3వ బెస్ట్ ఇంటర్నేషనల్ స్కూల్‌గా నిలిచింది. టైమ్స్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ ర్యాంకింగ్ 2023 ప్రకారం నార్త్‌వెస్ట్ రీజియన్‌లో నెంబర్ వన్ పాఠశాలగా ప్రతిష్టాత్మకమైన టైటిల్ కలిగి ఉంది. ఎడ్యుకేషన్ వరల్డ్ ఇండియా స్కూల్ ర్యాంకింగ్స్ 21–22 ద్వారా హైదరాబాద్, తెలంగాణలోని టాప్ 3 ఇంటర్నేషనల్ డే స్కూల్స్‌లో కూడా గుర్తింపు పొందింది.




గాంధీనగర్ లోని అభ్యుదయ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించింది తూఫాన్ ఫౌండేషన్ సంస్థ. శుక్రవారం పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ్యులు డా.లక్ష్మణ్ తనయుడు రాహుల్ కోవ మరియు సామాజిక వేత్త దోనేటి సత్యం పాల్గొని ఇద్దరు విద్యార్థులకు ఆర్థిక(ఫీజ్) సహాయం నగదు అందించారు. కార్యక్రమంలో పాల్గొన్న సాఫ్ట్ వేర్ ఉద్యోగి తాడెపల్లి శ్రీనివాస్ తూఫాన్ సంస్థ భవిష్యత్తులో చేయబోయే స్వచ్ఛంద సేవ కార్యక్రమానికి స్పాన్సర్ చేయనున్నట్లు ప్రకటించారు. నేటి తరం యువత ఉద్యోగం ... సంపాదనతో పాటు సమాజహిత కార్యక్రమాల్లో పాల్గొనడం ముదావహని రాహుల్ కోవ పేర్కొన్నారు. తూఫాన్ ఫౌండేషన్ అధ్యక్షుడు డి.బాలకృష్ణ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో అభ్యుదయ హై స్కూల్ ప్రిన్సిపల్ శైలజ, చిలుకూరి లలిత, తాడేపల్లి శ్రీనివాస్, బిజెపి ఓబీసీ నాయకులు తోలువునూరి రమేష్ గౌడ్, లక్ష్మీనారాయణ(బంటి), రవీందర్ గౌడ్, పిల్లల కుటుంబ సభ్యులు, స్కూలు టీచర్లు తదితరులు పాల్గొన్నారు. ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః

# ఎన్ఐఐఎహెచ్‌లో సామర్థ్యాన్ని పెంచే కార్యక్రమాలు

సోమాజిగూడ/మేజర్ న్యూస్:షిల్లాంగ్‌లోని ఎన్.ఈ.ఐ. ఏ . హెచ్ వద్ద పెరిఫెరీ రోడ్‌తో అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్, ఫార్మసీ బిల్డింగ్ మరియు సరిహద్దు గోడకు శంకుస్థాపన చేస్తున్నప్పుడు సోనోవాల్ గెస్ట్ హౌస్‌ను ప్రారంభించాడు ఈశాన్య ప్రాంతంలో హెల్త్‌కేర్ ఇన్‌ఫ్రాని పెంచడానికి మోడీ ఆధ్వర్యం లో నీ కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందనీ , ఎన్. ఈ .ఐ.హెచ్145 కోట్ల కంటే ఎక్కువ పెట్టుబడిని పెట్టినట్లు కేంద్ర మంత్రి సోనోవల్ తెలిపారు.

2023–24 సామర్థ్య విస్తరణ కోసం సర్బానంద సోనోవాల్ ఎన్. ఈ .ఐ. ఏ.హెచ్ ఆయుర్వేద మరియు హోమియోపతి పెరిఫెరల్ ఓ .పి.డి ని తూర్పు ఖాసీ హిల్స్‌లోని స్మిట్‌లో ఏర్పాటు చేసి, 20 సంవత్సరాల నుండి ప్రజలకు సహాయం చేస్తుందనీ తెలిపారు.సర్బానంద సోనోవాల్ మాట్లాడుతూ భారతదేశంలో నయం కాని రోగాలను, భారతదేశం ద్వారా నయం చేయడం ఆయుష్ యొక్క పునరుజ్జీవ ఉద్యమం యొక్క లక్ష్యం అని ఆయన వ్యాఖ్యానించారు .

సర్బానంద సోనోవాల్ ఈరోజు నగరంలోని మౌద్‌లాంగ్‌డియాంగ్‌లోని క్యాంపస్‌లోని నార్త్ ఈస్టర్న్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద మరియు హోమియోపతి లో సామర్థ్యాన్ని పెంచడానికి బహుళ ప్రాజెక్టులను ప్రారంభించారు. అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్, ఫార్మసీ బిల్డింగ్, అలాగే ప్రవేశ మరియు నిష్క్రమణ గేట్లతో సహా ఎక్స్‌టెమల్ ఎలక్ట్రిఫికేషన్‌తో పూర్తి చేసిన పెరిఫెరీ రోడ్‌తో సరిహద్దు గోడకు పునాది రాళ్లను వేసిన గెస్ట్ హౌస్ వేల్‌ను ఆయుష్ మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్ మాట్లాడుతూ, ఎన్.ఈ.డి. ఏ . హెచ్ వద్ద సామర్థ్యం పెరగడంతో, సాంప్రదాయ ఔషధం యొక్క ప్రతి సూత్రీకరణకు శాస్త్రీయ ఆధారాలతో రుజువును స్థాపించడానికి మేము ప్రయత్నిస్తున్నందున, నేర్చుకోవడానికి, సహకరించడానికి మరియు బలాన్ని పెంచుకోవడానికి మాకు ఒక ప్రత్యేకమైన అవకాశం ఉంది. ఈ సంస్థ ఇప్పటికే ఆయుర్వేదం మరియు హోమియోపతిలో దాదాపు వెయ్యి మంది నిపుణులకు శిక్షణనిచ్చిందని ఇది గొప్ప విషయం అని అన్నారు. ఈ ప్రాంతంలో, ప్రత్యేకించి మేఘాలయలో ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను బాగా పెంచింది, మేము మా దృక్పథాన్ని సాకారం చేసుకోవడానికి దగ్గరగా వెళుతున్నాము. స్వస్థ భారత్‌కు చెందిన డైనమిక్ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ. ఈ కొత్త వైద్యుల దళం, ఆయుష్ ఔషధం యొక్క సూత్రీకరణలను రుజువు చేసి, ప్రజలకు ఎలాంటి ప్రయోజనాలను చేకూర్చేందుకు సహాయం చేస్తుంది. వేలాది మంది స్థానిక సమాజాలలో ప్రబలంగా ఉన్న మన పాతకాలపు గృహ చికిత్సలకు వారు దగ్గరగా ఉన్నారు. సంవత్సరాలుగా, కానీ ఇప్పుడు అనేక వ్యాధులకు చికిత్స చేయడానికి శాస్త్రీయంగా నిరూపితమైన రోగి సంరక్షణ పరిష్కారాల విస్తృత శ్రేణితో, భారతదేశంలో హీల్ ఇన్ ఇండియా, ఆయుష్ యొక్క పునరుజ్జీవ ఉద్యమం యొక్క లక్ష్యం అని ఆయన వ్యాఖ్యానించారు.

# ఊహించని ప్రతికూలతల నుంచి రక్షణకే హెచ్ఎన్ఐల ప్రాధాన్యత

హైదరాబాద్, మేజర్ న్యూస్: హెచ్ఎన్ఐలు టర్మ్ ఇన్సూరెన్స్ కవర్ కొనుగోలు చేయడానికి ముందు తమకు, తమపై ఆధారపడిన వారికి ఊహించని ప్రతికూలతల నుంచి రక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నారని పాలసీబజార్.కామ్ హెడ్ టర్మ్ ఇన్సూరెన్స్ రిషబ్ గార్గ్ తెలిపారు. సంపద సంరక్షణ, వారసత్వ భద్రతకు అనుగుణంగా కవరేజ్ మార్గాలను అందించే జీవిత బీమా సంస్థలు పాలసీలను అందిస్తున్నాయని పేర్కొన్నారు. భారతదేశంలో టర్మ్ ఇన్సూరెన్స్ ఆకర్షణలలో చెప్పుకోదగ్గ అంశం ఏమిటంటే.. గణనీయమైన కవరేజీని అందించినప్పటికీ దాని స్థోమత ఐదు 5 కోట్ల వంటి ముఖ్యమైన కవరేజ్ కోసం నెలవారీ ప్రీమియంలు తరచూ మూడు వేల నుంచి మూడు వేల ఐదు వందల వరకు ఉంటుందన్నారు. ఇది హెచ్ఎన్ఐలకు బలమైన జీవిత కవరేజీని నిర్ధారించడానికి ఖర్చుతో కూడుకున్న మార్గమన్నారు. వాస్తవానికి ఎఫ్వై 23లో టర్మ్ ఇన్సూరెన్స్ వ్యాపారంలో 25 శాతం హెచ్ఎన్ఐఎస్ ద్వారా జరిగిందన్నారు. పాలసీబజార్ అధ్యయనం ప్రకారం.. హెచ్ఎన్ఐ కొనుగోలుదారులు అత్యంత ఇష్టపడే కవర్ మొత్తం 1.75 కోట్లు అన్నారు. దాదాపు 50 శాతం కొనుగోలుదారులు ఈ కవరేజీని ఎంచుకున్నారని తెలిపారు. టెలి–మెడికల్ చెక్–అప్‌లను ప్రవేశపెట్టడం వల్ల ఎన్నారైలు గణనీయమైన కవరేజీతో టర్మ్ ఇన్సూరెన్స్ కొనుగోలు చేయడంలో మూడు రెట్లు పెరిగాయని చెప్పారు. భౌతిక తనిఖీలు సవాళ్లు ఎదుర్కొంటున్న దేశాల నుంచి ఈ పెరుగుదల ఏర్పడిందన్నారు. టెలి–మెడికల్ చెక్–అప్‌లు టర్నరౌండ్ సమయాన్ని తగ్గించడమే కాకుండా మొత్తం కస్టమర్ అనుభవాన్ని గణనీయంగా మెరుగుపరుస్తాయని పేర్కొన్నారు. వాస్తవానికి, పాలసీబజార్ అధ్యయనం ప్రకారం 75 శాతం మంది ఎన్ఆర్ఐ కస్టమర్లు హెచ్ఎన్ఐలు అన్నారు.

# చార్టర్డ్ అక్కౌంటెంట్లను మోసగించిన నిందితుడిని అరెస్టు చేసిన నగర సి.సి.ఎస్. పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃపలువురు చార్టర్డ్ అక్కౌంటెంట్లకు మాయ మాటలు చెప్పి,నమ్మించి నమ్మక ద్రోహం చేసి ఏకంగా 2.48కోట్ల మేరకు డబ్బులు వసూలు చేసి, తప్పిం చుకుని తిరుగుతున్న ఓ నిందితుడిని నగర సి.సి.ఎస్. పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి,నిందితున్ని శుక్రవారం అరెస్టుచేసి రిమాండ్‌కు పంపారు. ఈ కేసుకు సంబం ధించి హైదరాబాద్ సిటీ డి.డి. సి.సి.ఎస్. డి.సి.పి. తెలిపిన వివరాల ప్రకారం.....కాచిగూడ నింబోలిఅడ్డలోని శ్రీకృష్ణ అపార్టుమెంట్స్‌లో నివసిస్తున్న శ్రీనాథ్ రాఠి (29) వృత్తిరీత్యా టీచింగ్ విధులు నిర్వహిస్తుంటాడు. నిందితుడు శ్రీనాథ్ రాఠి పలువురు చార్టర్డ్ అక్కౌంటెంట్లకు మాయమాటలు చెప్పి,వారివద్దనుంచి అందినంత డబ్బులు దండుకున్నాడు. ఇలా ఏకంగా రూ.2.8కోట్ల మేరకు డబ్బులు వారినుంచి వసూలు చేశాడు. తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వమని ఫోన్‌చేస్తే, ఏలాంటి సమాధానం రాకపోవడంతో,గత్యంతరం లేక చార్టర్డ్ అక్కౌంటెంట్‌లు తాము నిండా మోసపోయామని నిర్ణయించుకుని సి.సి.ఎస్. పోలీసులను ఆశ్రయించి, నిందితుడు చేసిన మోసం గురించి నేరుగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును అందుకున్న సి.సి.ఎస్. పోలీసులు రంగంలోకి దిగి, తప్పించుకుని తిరుగుతున్న నిందితుడిని విశ్వాసనీయమైన సమాచారం మేరకు అతన్ని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించడం జరిగిందని డి.సి.పి. తెలిపారు. ఈ కేసు ఈ.ఓ.డబ్ల్యు.–11 టీమ్ ఏ.సి.పి. జి. వెంకట్‌రెడ్డి పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ డి. బిక్షపతి విచారణలో హెచ్.సి. శ్రీశైలం,పి.సి.ల నరేష్ బాబులు నిందితుడిని పట్టుకోవడంలో ఎంతో కీలక పాత్రను పోషించారు.

# ఎమ్మెల్యే లాస్య నందిత అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఓఆర్ఆర్ పై జరిగిన రోడ్డు ప్రమాదంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందితి మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కొన్ని రోజుల క్రితం ఆమె తండ్రి సాయన్న మరణం మరువకముందే కుటుంబంలో ఇలా జరగడం చాలా బాధాకరమైన విషయమని అన్నారు. ఎంతో భవిష్యత్తు ఉన్న లాస్య నందిత ఇలా రోడ్డు ప్రమాదంలో చనిపోవడం నిజంగా ఇప్పటికీ నమ్మశక్యంగా లేదని అన్నారు. సాయన్న కుటుంబంతో ఉన్న అనుబంధాన్ని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గుర్తు చేసుకున్నారు. ఎంతో సౌమ్యంగా అందరినీ అన్నా అంటూ పలకరిస్తూ చిరునవ్వులు చిందిస్తూ కళ్ళ ముందు కనిపించే లాస్య నందితా ఇక లేదు అన్న వార్త జీర్ణించుకోలేకపోతున్నామని విషాదం వ్యక్తం చేశారు.. భగవంతుడు ఆ కుటుంబానికి ధైర్యాన్ని ప్రసాదించి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాను అని తెలిపారు.

# 25న బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక

కూకట్ పల్లి మేజర్ న్యూస్ :మియాపూర్ గాయత్రీ బ్రాహ్మణ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 25 వ తేదీన 13 వ రాష్ట్ర స్థాయి బ్రాహ్మణ వివాహ పరిచయ వేదికను మియాపూర్ జనప్రియా అపార్టుమెంట్స్‌లోని షిర్డి సాయిబాబా ఆలయంలో నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ ప్రతినిధి మూర్తి శనివారం తెలిపారు . వేదికలో పాల్గొనదలచిన వారు ముందస్తు రిజిస్టేషన్‌ను చేయించు కోవ చ్చునన్నారు. అదే రోజున స్పాట్ రిజిస్టేషన్‌కు అవకాశం ఉంటుందని మూర్తి పేర్కొన్నారు. రిజిస్టేషన్ , ఇతర వివరాల కోసం 9948321233/ 7981413159/ 9246844496/ 9346971918/ 9704405065/ 837 4065225 నంబర్లలో సంప్రదించాలన్నారు. ఈ లింక్ https://forms. gle/9e4AcgSAtCdoXjnTA /94 ద్వారా ఆన్‌లైన్‌లో వివరాలను రిజిస్టేషన్ చేసుకోవాలన్నారు.

# మోదీ 3వ సారి ప్రధానమంత్రి కావటం ఖాయం

## బీజేపీ రాష్ట్ర నాయకుడు విద్యావేత మన్మదరెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నరేంద్ర మోడీ మూడవ సారి ప్రధాన మంత్రి కావటం ఖాయం అని సూర్యాపేటకు చెందిన బీజేపీ రాష్ట్ర నాయకుడు విద్యావేత మన్మదరెడ్డి అన్నారు. శనివారం నల్గొండ మనోరమ హోటల్‌లో విలేకరులతో మాట్లాడుతూ నేను విద్యావేత్త అయినందుకు నేను గత 20సంవత్సరాలు నుండి ఉన్నందువలన నాకు నల్గొండ పార్టీ పార్లమెంట్ అభ్యర్థిగా అవకాశం కల్పిస్తే విజయం సాధిస్తానని ఆయన అన్నారు. బీజేపీ మోడీ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాలు జానములోనికి వెళ్ళయని అయన అన్నారు. బీజేపీ పార్టీ దేశలో 350సీట్లు వస్తాయని అందులో భాగంగా నల్గొండ పార్లమెంట్ అభ్యర్థిగా అవకాశం ఇస్తే, 50వేల మెజారిటీ వస్తుంది అని ఆయన అన్నారు.

# నల్లగొండ బిజెపి పార్లమెంట్ అభ్యర్థిగా అవకాశం ఇవ్వండి

## తుక్కాది మన్మథ రెడ్డి

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : బిజెపి నల్లగొండ పార్లమెంటు అభ్యర్థిగా తనకు అవకాశం ఇస్తే గెలిచి తీర్థానని బిజెపి జిల్లా కోఆర్డినేటర్ తుక్కాది మన్మథ రెడ్డి ధీమ వ్యక్తపరిచారు. శుక్రవారం పట్టణంలోని మనోరమ హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం అభివృద్ధికి మారుపేరని ప్రపంచమే భారత వైపు చూసేలా నరేంద్ర మోడీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కరోనా సమయంలో మూడు టీకాలను ఉచితంగా ఇచ్చి ప్రపంచ దేశాలను ఆశ్చర్యపరచారన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం జనరేంజకంగా పాలిస్తూ ముచ్చటగా మూడోసారి కూడా అధికారములోకి వస్తుందన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్ 5వ స్థానంలో వచ్చింది అని దీనికి నరేంద్ర మోడీ చేసిన ఆర్థిక సంస్కరణలు కారణమన్నారు. ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన ఏకైక పార్టీ బిజెపి అని భారత్లో బిజెపికి ప్రత్యామ్నాయ పార్టీ లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉత్తదిలో తుడిచిపెట్టుకుపోయిందని దక్షిణాదిలో కూడా త్వరలో కనుమరుగవుతుందన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలు మోడీ వైపు ఉన్నారని అవినీతి లేని ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం అన్నారు. తాను 20 సంవత్సరాలుగా కళాశాలలు నడిపిస్తూ ఎంతోమంది విద్యార్థులను ఆదుకున్నానని ఉచిత విద్యను అందించానని పేద విద్యార్థులకు సహకారం అందించానని సుమారు 50 వేల మంది విద్యార్థులు తమకైలాశాల నుండి చదువుకొని ఉద్యోగాలు పొంది స్థిరపడ్డారని తనకు నల్లగొండ పార్లమెంటు అభ్యర్థిగా అవకాశమిస్తే తనకు విద్యార్థుల ఉద్యోగుల మద్దతు ఉంటుందని గడపగడపకు ఇంటింటికి తిరిగి నరేంద్ర మోడీ ప్రభుత్వ పథకాలు ప్రచారం చేసి గెలిచి నరేంద్ర మోడీకి కానుకగా వస్తానన్నారు. తన బయోడేటా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి అందించానని తనకు ఒకసారి అవకాశం ఇచ్చి చూడాలన్నారు. ఈ సమావేశంలో బూరా మన్సూర్ గౌడ్, ఫని నాయుడు కాపర్తి హరి, పాలకూరి రవి గౌడ్, పోనుగోడు హరి, నరాల రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందించడం అభినందనీయం

## మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్

తుర్కపల్లి, మేజర్‌న్యూస్ ః యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామానికి చెందిన దానబోయిన నవీన్, ప్రవీణ్ మాతృమూర్తి దానబోయిన నర్సమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందడం జరిగింది. దత్తాయపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2010-11 బ్యాచ్ స్నేహితులు 15000 రూపాయల ఆర్థిక సహాయంను అందజేయడం అభినందిచదగ్గ విషయమని తుర్కపల్లి మండల కాంగ్రెస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం నాడు మృతురాలి కుమారుడు నవీన్ స్నేహితుడైన గుంటి రాజు యాదవ్‌తో కలిసి వెళ్లి కుటుంబ సభ్యులను పరమార్శించి మనోధైర్యం కల్పించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరికి వీరు ఆదర్శంగా నిలుస్తారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దేవరుప్పల బాలయ్య కొడారి పరమేష్, దానబోయిన నర్సయ్య, దానబోయిన వెంకటేష్, దానబోయిన యాకూబ్, దానబోయిన రమేష్, సూరబోయిన మల్లయ్య, దానబోయిన సురేష్, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుపై తూటా

చందంపేట, మేజర్‌న్యూస్ ః రైతాంగ ఆత్మహత్యలు నివారిస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని హామీలిచ్చి కేంద్రంలోను, మధ్యప్రదేశ్‌లోను అందలమెక్కిన బీజేపీ ప్రభుత్వాలు అన్నదాతలపైనే తుపాకీ ఎక్కుపెట్టడం హేయమైన చర్య. ఒకవైపు కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ మరో వైపు రైతులను పిట్టలను కాల్చినట్టు కాల్చిపడేసిన పాలకుల కిరాతకాన్ని ఎంత ఖండించినా తక్కువే. మధ్యప్రదేశ్‌లో రైతులు తాము పండించిన పంటకు మద్దతు ధర కావాలని అడిగారు. ఎన్నికల ముందు బీజేపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మాత్రమే వారు కోరారు. రైతులపైకి పోలీసులను ఉసిగొల్పి ఆరుగురిని పొట్టనబెట్టుకోవడం దుర్మార్గం. సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ ప్రభుత్వమైనా నిర్వర్తించాల్సిన కనీస బాధ్యత. దీనిని విస్మరించి నిరంకుశంగా అణచివేయాలని చూడడం అప్రజాస్వామికం. మధ్యప్రదేశ్‌లో మొదట ఒక జిల్లాలో ప్రారంభమైన రైతుల ఆందోళన క్రమంగా రాష్ట్రంలోని మిగతా అన్ని జిల్లాలకు విస్తరించింది. మందసోర్, పిప్లియామండీ ప్రాంతాల్లో ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి రైతుల పోరాటాన్ని అణచివేయాలని చూసింది. ఈ పాపంలో శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వానికీ వాటా వుంది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేండ్లు గడిచినా రైతాంగాన్ని ఆదుకునేందుకు ఎలాంటి చర్య తీసుకోలేదు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. నయా ఉదారవాద విధానాలతో ఇప్పటికే సంక్షుభితంగా మారిన వ్యవసాయరంగం మోడీ ప్రభుత్వ నిర్వాకం వల్ల మరింత తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడింది. మధ్యప్రదేశ్‌లో కాల్పులు దీనికి పరాకాష్ట. కేవలం ఒక్క మధ్యప్రదేశ్‌లోనే కాదు, బీజేపీ పాలిత రాష్ట్రాల్లోను, దాని మిత్రపక్షాలు అధికారంలో వున్న రాష్ట్రాల్లోను రైతు వ్యతిరేక విధానాలు ఉధృతంగా అమలవుతున్నాయి. మొత్తం రైతు ఆత్మహత్యల్లో 60శాతం దాకా ఈ రాష్ట్రాల్లోనే చోటు చేసుకున్నాయని అధికారిక గణాంకాలే వెల్లడిస్తున్నాయి. మొదట గుజరాత్ రైతాంగం వీధుల్లోకి వచ్చింది. నేడు మహారాష్ట్రలో రైతాంగ పోరాటాలు ఉధృతంగా సాగుతున్నాయి. ఒక రకంగా చెప్పాలంటే ఈనాడు బీజేపీ ప్రభుత్వ విధానాలపై ఈ దేశ రైతాంగం తిరుగుబాటు చేస్తోంది. మధ్యప్రదేశ్‌లో రైతాంగ పోరాటం, మహారాష్ట్రలో రైతులు వారం రోజుల పాటు నిర్వహించిన సమ్మె, రాష్ట్ర బంద్ అసాధారణమైనది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర అనే కాదు, మిగతా రాష్ట్రాల్లోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై రైతాంగంలో ఆగ్రహం రగుల్కొంటోంది. చత్తీస్‌ఘడ్, హర్యానా, జార్ఖండ్‌ల్లో రైతాంగ పోరాటాలు సాగుతున్నాయి. రైతుల పోరాటానికి బాసటగా నిలవాలని సామాజిక కార్యకర్త అన్నా హజారేను రైతు సంఘాలు కోరగా ఆయన అందుకు నిరాకరించారు. ఇది ఆయన సంకుచిత ధోరణికి నిదర్శనం. ఎఐకెఎస్, ఇతర రైతు సంఘాల ఆధ్వర్యాన మహారాష్ట్ర రైతులు పట్టుదలతో పోరాడుతున్నారు. రైతులు తమ నిరసనలో భాగంగా వ్యవసాయోత్పత్తులను పట్టణాలకు సరఫరా చేయడానికి నిరాకరిస్తున్నారు. వాటిని రోడ్లపై పారబోస్తున్నారు. మహారాష్ట్రలోని ఫడ్నవీస్ ప్రభుత్వం రైతులతో చర్చించి సామరస్యంగా దీనిని పరిష్కరించుకోవడానికి బదులు ఈ ఉద్యమాన్ని అణచివేయాలని చూడడం అవివేకం. తమిళనాడులో 140ఏండ్లలోనే అతి పెద్దకరువు గత సంవత్సరం చోటు చేసుకుంది. ఈ కరువు బారిన పడి ఇప్పటివరకు 400మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విపత్కర పరిస్థితినుంచి తమిళనాడును ఆదుకునేందుకు 40వేల కోట్ల ప్యాకేజీ కావాలని తమిళనాడు రైతులు నలభై రోజులకుపైగా ఆందోళన నిర్వహించారు. రాజధాని ఢిల్లీలో దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు. రైతులు ఎంత ఘోషించినా రుణమాఫీ చేసే ప్రసక్తే లేదని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ తెగేసి చెప్పారు. కరువుతో అల్లాడుతున్న తమిళనాడుకు ఇంతవరకు పైసా కూడా సాయం చేయలేదు. పైగా సుప్రీం కోర్టులో దీనిపై కేంద్రం తన వాదన వినిపిస్తూ తమిళనాడులో రైతులెవరూ ఆత్మహత్య చేసుకోలేదని చెప్పింది. ఇది తమిళప్రజలతో క్రూర పరిహాసమాడటమే. రైతులను ఉద్ధరించేందుకే తెచ్చానని ఘనంగా చెప్పుకున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన రైతులకు అక్కరకు రాలేదు. కానీ కార్పొరేట్ బహుళజాతి కంపెనీలకు దండిగా కాసులపంట పండించింది. ఫసల్ బీమా యోజన కింద 2016-17లో ప్రయివేట్ బీమా కంపెనీలు ప్రీమియం రూపంలో రైతుల నుంచి 21,500 కోట్లు దండుకున్నాయి. గత ఖరీఫ్ సీజన్‌లో రైతులు పరిహారం కింద 4,270 కోట్లు క్లెయిమ్ చేయగా, 714 కోట్లు మాత్రమే ఇచ్చాయి. దీనిని బట్టి ఈ ఫసల్ బీమా యోజన ఎవరికోసం ఉద్దేశించిందో ఇట్టే అర్థమవుతోంది. వ్యవసాయరంగంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించడం, మేడ్ ఈజీ బిజినెస్ వంటి విధానాల ద్వారా మోడీ సర్కార్ ఈ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెడుతున్నది. దీనికి వ్యతిరేకంగా గ్రామీణ పేదలు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఆదివాసీలు సమైక్య పోరాటాలను ఉధృతం చేయడం ఒక్కటే మార్గం.

# వివక్ష లేని సమాజం కోసం

నాంపల్లి, మేజర్‌న్యూస్ ః సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి వల్ల తల్లిదండ్రులు, కులపెద్దలు పిల్లల ఇష్టాలను అంగీకరించడం లేదు. రోజురోజుకు సమాజంలో కుల సమస్య పెరిగిపోతుంది. అందుకే ఈ హత్యలు జరుగుతున్నాయి.

ఈ వివాహాల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు?

మొదట తల్లిదండ్రులు ఆమె ప్రేమను అంగీకరించరు. ఇంట్లో వాళ్ళ ఇష్టాన్ని కాదని పెండ్లి చేసుకుంటే ఇల్లు వదిలి వెళ్ళిపోవాలి. సమాజం కూడా అమ్మాయి నిర్ణయాన్ని స్వాగతించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కరికైనా ఉద్యోగం లేకపోతే బతకడం కష్టం. ఆర్థిక ఇబ్బందులు వస్తాయి. ఈ ప్రభావం అమ్మాయిలపైనే ఎక్కువగా ఉంటుంది.

అసలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం అమ్మాయిలకు ఎంత వరకు ఉందంటారు?

ఈ పితృస్వామ్య సమాజంలో ఆడపిల్లతో పాటే ఆంక్షలు, కట్టుబాట్లు కూడా పుడతాయి. ఎలాంటి బట్టలు వేసుకోవాలి?, ఎలా మాట్లాడాలి?, ఏం తినాలి?, ఎంత తినాలి? వరకు అన్నీ ఆంక్షలే. పెండ్లి సంబంధం వస్తే 'ఈ అబ్బాయి నాకు ఇష్టం లేదు' అని అంటే 'నోరుమూసుకో ఇంకెవరికీ చెప్పకు, నీ చెల్లెళ్ళకు పెండ్లి కాదు' అంటారు. రాజ్యాంగం ప్రకారం వివాహానికి సంబంధించి సమ్మతి హక్కు అమ్మాయికి ఉంది. కానీ దాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. అమ్మాయికి జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ కల్పించాలి.

తల్లి ఇంటి పేరు, కులం పెట్టుకోవడంలో ఎన్నో ఆటంకాలు ఉన్నాయి. దీని గురించి మీరేమంటారు?

ఏ బిడ్డకైనా తల్లి ఒక వాస్తవం, తండ్రి ఓ నమ్మకం. తొమ్మిది నెలలు మోసిన తల్లి కులం బిడ్డకు వర్తించదంటారు. ఇది సరైనది కాదు. గతంలో స్కూల్లో తండ్రిపేరే అడిగేవారు. కానీ మహిళా ఉద్యమాల ఫలితంగా తల్లిపేరు కూడా చేర్చు కోగ లిగాం. అలాగే ఓ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పిల్లలు తల్లిదండ్రుల కులాల్లో తమకు ఇష్టమైన ఏ కులాన్నైనా పెట్టుకోవచ్చు.

మొదటి నుంచి మానవీయ విలువలతో పెరిగారు. మీ బాల్యం ఎలా గడిచింది?

మాది మిర్యాలగూడ. అక్కడే వుట్టి, పెరిగాను. అమ్మ విరాటమ్మ, నాన్న రామచంద్రయ్య. ఇద్దరూ వ్యవసాయం చేస్తారు. అమ్మ చాలా కష్టపడేది.

మా ఇంట్లో అన్ని కులాల వారినీ సమానంగా చూసేవారు. మేము ఎనిమిది మంది సంతానం. మా అమ్మ చదువు కోలేదు. నాన్న కొద్దిగా చదువుకు న్నారు. కానీ.. సామాజిక అవగాహనతో మమ్మల్ని చదివించారు. అయితే పదో తరగతి పూర్తి కాగానే ఆడపిల్లకు పెండ్లి చేయాలి అని భావించే పల్లెటూరు మాది. నాకూ అలాగే చేయాలనుకున్నారు. అయితే నేను ఒప్పుకోలేదు. స్కూల్ టాపర్ కావడంతో అన్నయ్యలు సపోర్ట్ ఇచ్చి ఇంటర్‌లో చేర్చారు. తర్వాత ఖమ్మంలో మా అన్నయ్య ఇంట్లో ఉండి అక్కడే డిగ్రీ చేశాను. మళ్ళీ ఇంటికి వెళితే పెండ్లి చేస్తారని అటునుంచి అటే స్నేహితులతో కలిసి హైదరాబాద్ వెళ్ళి పీజీకి ఎన్‌ట్రన్స్ రాశాను. మా ఊరి నుంచి ఎంట్రన్స్ రాసిన వారిలో యూనివర్సిటీలో సీటు వచ్చింది నాకొక్కదానికే. దాంతో ఊళ్ళో అందరూ మెచ్చుకున్నారు. దాంతో అమ్మానాన్నలు గర్వపడ్డారు. నేను ధైర్యం చేసి ఇంటికి వెళ్ళి డబ్బులు తెచ్చుకుని పీజీ పొలిటికల్ సైన్స్‌లో చేరాను. అలా మా కుటుంబంలో ఉన్నత విద్యను చదవిన మొదటి ఆడపిల్లను నేనే.

టీచింగ్‌వైపుకు ఎందుకు వచ్చారు?

పీజీ పూర్తి చేసిన తర్వాత బ్యాంక్ ఉద్యోగం కూడా వచ్చింది. కానీ ఆ టేబుల్ వర్క్ చేయడానికి మనసు అంగీకరించలేదు. ఎమ్‌ఫిల్‌లో చేరాను. తర్వాత 'మహిళా నాయకత్వం' అనే అంశంపై పీహెచ్‌డీ చేశాను. ఎప్పటికైనా అవినీతి ఉండని జాబ్ చేయా లనుకున్నాను. అప్పట్లో అలాంటి జాబ్ టీచింగ్. దాంతో ఇక టీచింగ్ చేయాలని నిర్ణయించుకున్నాను. ఈ వృత్తిలోకి వచ్చిన తర్వాత యంగ్ టీచర్, బెస్ట్ టీచర్ అవార్డు తీసుకున్నాను. 2002లో ప్రొఫెసర్‌గా, తర్వాత ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహించాను.

మరి యాక్టివిస్టుగా ఎలా మారారు?

విద్యార్థినిగా లేడిస్ హాస్టల్ వార్డెన్‌గా బాధ్యతలు చూసేదాన్ని. అక్కడే అనేక విద్యార్థి సంఘాలతో పరిచయాలు ఏర్పడ్డాయి. మా హాస్టల్లో పని చేసే వర్కర్లు ఉండే బస్తీలకు వెళ్ళి వాళ్ళకు అక్షరాలు నేర్పించేవాళ్ళం. యూనివర్సిటీలో ఏ అన్యాయం జరిగినా వ్యతిరేకించేవాళ్ళం. సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం చేసేవాళ్ళం. జెండర్ సమస్యపై, సేవ్ గర్ల్ చైల్డ్ లాంటి ఎన్నో కార్యక్రమాలు చేశాం. ఉమెన్స్ స్టడీ సెంటర్ డైరెక్టర్‌గా మరెన్నో కార్యక్రమాలు చేశాం. ముఖ్యంగా అమ్మాయిలకు లీగల్, సోషల్ కౌన్సెలింగ్ ఇచ్చేవాళ్ళం.

మీదీ కులాంతర వివాహమే కదా, ఏమైనా సమస్యలు ఎదుర్కొన్నారా?

సమస్యలేమీ లేవు. మా వారి పేరు శివాజీ. ఆయన నాతో పాటు పీహెచ్‌డీలో చేశారు. దండలు కూడా మార్చుకోకుండా రిజిస్టర్ ఆఫీస్‌కు వెళ్ళి సంతకాలు పెట్టి వచ్చేశాం. పెద్దలు మాత్రం రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఆయనా లెక్చరర్‌గా చేసేవారు. అది మానేసి ప్రస్తుతం 'సర్వ్' అనే సోషల్ ఆర్గనైజేషన్‌లో పని చేస్తున్నారు. గ్రామాల్లో దళితులు, చెంచుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. మాకు ట్రిపులెట్ బేబీస్. ముగ్గురు బాబులు. ప్రస్తుతం ఇంటర్ పూర్తి చేసి పై చదువులకు సిద్ధంగా ఉన్నారు.

ఇన్ని బాధ్యతలు నిర్వర్తించారు. మీరెప్పుడైనా జెండర్ సమస్యను ఎదుర్కొన్నారా?

నేను స్ట్రాంగ్. అందుకే నా జోలికి ఎవ్వరూ రారు. అయితే యూనివర్సిటీలో జెండర్ సమస్యలు చాలా ఉన్నాయి. వీటిపై కచ్చితంగా పని చేసేవాళ్ళం. ఇప్పటికీ చేస్తున్నాం. సరైన గైడెన్స్ ఇస్తే...

సూర్య



# భువనగిరి రీజియన్ గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల జిల్లా స్థాయి ధర్నా





భువనగిరి, మేజర్‌న్యూస్ ః దేశంలోని అన్ని గ్రామీణ బ్యాంకులను కలిపి జాతీయ గ్రామీణ బ్యాంకుగా ఏర్పాటు చేయాలన్న పార్లమెంట్ కమీటిల సిఫారసులను వెంటనే అమలు చేయాలని కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్టు ఏఐఆర్ఆర్‌బిఇఎ ఉపాధ్యక్షులు కె.బిక్షమయ్య డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా దేశ వ్యాప్త పిలుపులో భాగంగా శుక్రవారం సుమారు 150 మంది ఉద్యోగులు, అధికారులు, తాత్కాలిక, విశ్రాంతి సిబ్బందితో కలసి భువనగిరి పట్టణంలోని ఏ.పి గ్రామీణ వికాస బ్యాంకు ప్రాంతీయ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. దేశ వ్యాప్తంగా ఉన్న 43 ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులలో ఒక రోజు సమ్మెకు పిలుపు నివ్వడంతో ఏ.ఐ.ఆర్.ఆర్.బి.ఇ.ఎ ప్రకారం ఏ.పి గ్రామీణ బ్యాంకులో సమ్మె జరిగినది. ఈ సమ్మెకు ముఖ్య అధితిగా ఏ.ఐ.ఆర్.ఆర్.బి.ఇ.ఎ ఉపాధ్యక్షులు కె.బాక్షమయ్య పాల్గోని మాటలాడుతు దేశ వ్యాప్తంగా ఉన్న 43 గ్రామీణ బ్యాంకులు 22000వేలకు పైగ శాఖలతో 40కోట్ల మంది ఖాతాధార్లకు బ్యాంకింగ్ సదుపాయాలు కల్పిస్తు, ఆర్థికవేత్తల,అధికాఉల,నాయకుల మన్ననలను పోందుతున్నామని తెల్పారు. అయితే ఈ బ్యాంకులలో నేటికి 3వేలకు పైగా ఖాళీలు ఉన్నప్పటికి భర్తీ చేయడంలేదని, 15000వేలకు పైగా ఉన్న తాత్కాలికుద్యోగులను క్రమబద్దీకరించక,పని భారాన్ని పెంచుతూ, సేవల్లో విపరీత ఇబ్బందులకు ప్రభుత్వం గురిచేస్తుందని తెల్పారు. దేశంలో ఉన్న గ్రామీణ బ్యాంకులన్ని కలిపి జాతీయ గ్రామీణ బ్యాంకు ఏర్పాటు చేయాలన్నపార్లమెంట్ కమీటి సిఫారసులను వెంటనే అమలు చేయాలని కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెల్పారు. గ్రామీణ బ్యాంకులపై నియంతృత్వ పెత్తనాన్ని సాగిస్తున్న వాణిజ్య బ్యాంకుల యాజమాన్యం నుండి వీటిని విముక్తి కల్పించాలని కోరారు. సుప్రీంకోర్టు,ట్రిబ్యునల్ అవార్డు తీర్పుల మేరకు గ్రామీణ బ్యాంకుల ఉద్యోగులకు వాణిజ్య బ్యాంకు ఉద్యోగులతో సమానంగా అన్ని సదుపాయాలను ,సర్వీసు రూల్స్‌ను,ప్రమోషన్ రూల్స్‌ను వర్తింప చేయాలని తాము గత కొన్ని సంవత్సరాలుగా కోరుతున్న పట్టించుకోవడంలేదని అన్నారు. విశాల ప్రజానీకాన్ని,గ్రామీణ బ్యాంకు ఖాతాధారుల ప్రయోజనాలు కాపాడడానికి కేంద్ర ప్రభుత్వం వెంటనే తమ న్యాయమైన కోర్కెలు తీర్చాలని డిమాండ్ చేపారు. లేనిచో మార్చి 27,28 తేదిలలో లక్ష మంది సిబ్బందితో దేశ వ్యాప్తంగా సమ్మెకు పోతామని తెల్పారు. ఈ ధర్నా కార్యక్రమములో రీజినల్ కమీటి సభ్యులు మహేష్ బాబు,విష్ణువర్దన్,ప్రదీప్,రాజేష్,లక్ష్మణ్‌రావు,కుష్బూ,అపర్ణ తదితరులు పాల్గోన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం

### ఆర్ఎంపీ శ్రీకాంత్, మద్దెల వీరబాబు



కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : అల్వాలపురం గ్రామంలో ఆర్ఎంపీ శ్రీకాంత్, మద్దెల వీరబాబు ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మి కంటి ఆస్పత్రి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామస్తులు భారీగా హాజరయ్యారు. అందరికీ వైద్య పరీక్షలు నిర్వహించారు. గ్రామస్తులంతా కలిసి ఆర్ఎంపీ శ్రీకాంత్‌ను అభినందించారు. అవసరం ఉన్న వారికి 26వ తేదీన ఉచితంగా శుక్లాల ఆపరేషన్లు నిర్వహిస్తామన్నారు. డాక్టర్స్ శ్రీను, వెంకటనారాయణ, గోవిందరావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# మార్చి 18 నుంచి పదవ తరగతి పరీక్షలు

### ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు

### 109 పరీక్ష కేంద్రాలలో 19715 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు...

### జిల్లా విద్యాశాఖ అధికారి బి. భిక్షపతి





నల్గొండ జిల్లా బ్యూరో మేజర్ న్యూస్ః మార్చి 18 నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు 10వ తరగతి పరీక్షలు ఉదయం 9:30 గం॥ నుంచి మధ్యాహ్నం 12:30 గం॥ వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి బి. భిక్షపతి తెలిపారు. 10వ తరగతి పరీక్షలలో 109 కేంద్రాలలో నిర్వహిస్తున్నామని, రెగ్యులర్ విద్యార్ధులు 19302 మంది, ప్రైవేట్ విద్యార్ధులు 413 మంది పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. 10వ తరగతి పరీక్షలు మార్చి 2024 నిర్వహణ గురించి శుక్రవారం నాడు సెయింట్ ఆల్ఫన్స్ హైస్కూల్ నల్గొండ నందు 109 పరీక్ష కేంద్రాల ఛీఫ్ సూపరిటెండెంట్‌లు, డిపార్ట్‌మెంటల్ అధికారులు, రూట్ ఆఫీసర్లు, ప్రశ్నాపత్రాల కస్టోడియన్‌లకు ఓరియంటేషన్ శిక్షణ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరానికి గాను పాత బార్‌కోడ్, పద్దతులను అవలంబించాలని 10వ తరగతి పరీక్షలకు ఎలాంటి ఆటంకం లేకుండా నిర్వహించాలని పరీక్ష సిబ్బంది అందరు కూడా పరీక్షల కేంద్రంలోకి సెల్‌ఫోన్ అనుమతి లేదని తెలిపారు. పదవ తరగతి పరీక్షలు పకడ్బందిగా నిర్వహించాలని పరీక్ష సెంటర్ల ఛీఫ్ సూపరిండెంట్, డిపార్ట్‌మెంటల్ అధికారులకు సమావేశంలో సూచించడం జరిగింది. జిల్లాలోని అన్ని మండల, విద్యాశాఖ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగంలో

# డాక్టరేట్ పొందిన సింగారం వాసి

### - తెలంగాణ రాష్ట్రంలో ఫార్మసీ కళాశాలల గ్రంథాలయాలపై అధ్యయనం



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని సింగారం గ్రామానికి చెందిన గుంటుక కుమార స్వామి లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగంలో శుక్రవారం డాక్టరేట్ అందుకున్నారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో, లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ పై పిహెచ్‌డి పరిశోధనను అసోసియేట్ ప్రొఫెసర్ ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని ఫార్మసీ కళాశాలల గ్రంథాలయాలపై అధ్యయనం అనే అంశంపై పరిశోధన సిద్ధాంత గ్రంథం సమర్పించినారు. ఫార్మసీ కళాశాల గ్రంథాలయాలలో ఉన్నటువంటి ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ ఇన్ఫర్మేషన్ రిసోర్సెస్, ఎలక్ట్రానిక్ బుక్స్ ఎలక్ట్రానిక్ జర్నల్స్ ఎలక్ట్రానిక్ మ్యాగజైన్స్, ఇండియన్ ఫార్మకోపియా, ఇన్ఫర్మేషన్ కమ్యూనికేషన్ టెక్నాలజీ, అంతర్జాలం ద్వారా అధ్యాపకులకు ఫార్మసీ విద్యార్థులకు ప్రత్యేకంగా అందుతున్నటువంటి గ్రంథాలయ సేవలు పిహెచ్‌డి డాక్టోరల్ సిద్ధాంత గ్రంథంలో నివేదించి, పరిశోధన సిద్ధాంత గ్రంథం సమర్పించినారు. ఇందుకు గాను ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. డాక్టరేట్ అందుకున్న గుంటుక కుమార స్వామీకి డా॥ సిరందాసు యాదగిరి, అసోసియేట్ ప్రొఫెసర్, ఉస్మానియా విశ్వవిద్యాలయం, లైబ్రరీ సైన్స్ విభాగానికి, ఉస్మానియా విశ్వవిద్యాలయంకి చెందిన టీచింగ్, నాన్-టీచింగ్ సిబ్బందికి, గ్రంథ పాలకులు డాక్టర్ రవి కుమార్, డాక్టర్ దుర్గాప్రసాద్, భవన ఋషి, ఎన్జీవో సంస్థ ప్రతినిధులు, కుటుంబ సభ్యులు,బంధువులు, స్నేహితులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.